**భారత్ మరియు రష్యా ల దౌత్య సంబంధాల స్థాపన 70 వ వార్షికోత్సవాన్ని పాటించేందుకు 13 ఏప్రిల్ 2017 న సంవత్సర-కాలం ఉత్సవాల ఆరంభం**

ఏప్రిల్ 18, 2017

1. భారత్ మరియు రష్యా ల దౌత్య సంబంధాల స్థాపన 70 వ వార్షికోత్సవాన్ని పాటించేందుకు 13 ఏప్రిల్ 2017 న సంవత్సర-కాలం ఉత్సవాలను న్యూ ఢిల్లీ లోని ప్రవాసీ భారతీయ కేంద్రంలో మొదలు పెట్టారు.
2. ఈ ఆరంభ కార్యక్రమములో దీపికను వెలిగించటం, ICCR అధ్యక్షుడు ప్రోఫ్. లోకేశ్ చంద్ర గారి ప్రారంభ ఉపన్యాసం, 70 వద్ద భారత్-రష్యా లోగో కాంపిటీషన్ లో ఎంపికైన ఎంట్రీ ప్రకటన, సాంస్కృతిక కార్యక్రమాలు (కథక్, భరతనాట్యం, రష్యన్ బ్యాలెట్ మరియు యోగా ప్రదర్శనలు), స్మారక కార్యక్రమాలపై తయారు చేసిన కాలెండర్ విడుదల, మరియు 'భారత్-రష్యా 70 సంవత్సరాల దౌత్య సంబంధాల' పై తయారు చేసిన డాక్యుమెంటరీ విడుదల వున్నాయి. కార్యక్రమము హై టీ విందు తో ముగిసింది.
3. కార్యక్రమములో అనేక మంది పెద్దలు పాల్గొన్నారు. వీరిలో రష్యన్ ఫెడరేషన్ చార్జ్ డే అఫ్ఫైర్స్ Mr అనతోలి కర్గపోలోవ్, ICCR డైరెక్టర్ జనరల్ శ్రీ అమరేంద్ర ఖటువ, సంయుక్త కార్యదర్శి (యురేసియా) శ్రీ G. V. శ్రీనివాస్ మరియు అన్నీ వర్గాల రష్యన్లు మరియు భారతీయులు పాల్గొన్నారు.
4. 70 వ వార్షికోత్సవ ఉత్సవాలను దీటైన పద్ధతిలో జరపాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఈ లక్ష్యంతో, కార్యక్రమాల ప్రణాళికను అక్టోబర్ 2016 లో గోవా లో జరిగిన 17 వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశములో ఖరారు చేశారు. 70 వ వార్షికోత్సవ సంబరాలలో భాగంగా, 100 కు పైగా కార్యక్రమాలు భారత్-రష్యా ద్వైపాక్షిక సహకారాన్ని ప్రదర్శిస్తూ సంవత్సరం పాటు జరగనున్నాయి.

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 18, 2017